ధర్మసాగర్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేశ్‌రెడ్డి

భీమదేవరపల్లి: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్కతుర్తి : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

420 హామీల అమలు ఎప్పుడో?

- 420 రోజుల కాంగ్రెస్ పాలనలో కోతలు, ఎగవేతలు, ఎదురుచూపులే..
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

హనుమకొండ, జనవరి 30 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ప్రశ్నించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కోతలు, ఎగవేతలు, ఎదురుచూపులే మిగిలాయని ఎద్దేవా చేశారు. రైతుబంధు, రైతుబీమా కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. రైతు కూలీలు రూ.12 వేలు, మహిళలకు రూ. 2500, వృద్ధులకు పెంచిన రూ. 4వేల పింఛన్, దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, పథకాలకు కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదని, ప్రజల తరుపున తాము పోరాటం చేస్తే 8 నెలల తర్వాత కొందరికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయం, లాక్ డౌన్, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని అప్పటి సీఎం కేసీఆర్ రూ. 28,275 కోట్ల రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. రైతు భరోసా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా రూ.12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26కు ఇస్తామని, ఇప్పుడు మళ్లీ మార్చి 31కి వాయిదాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు సంవత్సరానికి ఎకరాకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు 412 మంది రైతులు, 100మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకులాల్లో కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తూ... చేనేతలకు ఉపాధి అందించేదని, ఇప్పుడు బతుకమ్మ చీరలు లేవు.. చేనేతలకు ఉపాధి కూడా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 30మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. గ్రామ సభల్లో హామీలపై ప్రశ్నించిన రైతులను పోలీసులు, కాంగ్రెస్ గుండాలతో కొట్టించారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ బొండు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, పోలపల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.

హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద వినతిపత్రంతో దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు

గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ నేతల వినతి..

శాయంపేట/ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/వేలేరు/ఐనవోలు/నయీంనగర్/హసన్‌పర్తి/ధర్మసాగర్, జనవరి 30 : శాయంపేటలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కేవలం మండలానికి ఒక గ్రామానికి పరిమితం చేసి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ పొడిశెట్టి గణేశ్, పసుల ప్రవీణ్, కోతాటి రమేశ్, సుమన్, వెంకట్ ఉన్నారు. ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లిలో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, తంగెడ నగేశ్, నాయినేని మదన్‌మోహన్‌రావు, కుర్ర సాంబమూర్తి, వేముల సమ్మయ్య, చిర్ర కొమురెల్లి పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. జడ్పీ మాజీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, మాజీ జడ్పీటీసీ వంగ రవి, మాజీ ఎంపీపీ సంగ సంపత్, మండలాధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు వంగ రవి, మాడిశెట్టి కుమారస్వామి, శనిగరం సదానందం, రచ్చ సంపత్, ఎదురాపురం మొగిలి, గుడికందుల రాజు పాల్గొన్నారు. వేలేరులోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి ఇట్టబోయిన భూపతిరాజ్ వినతిపత్రం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, మండల కో ఆర్డినేటర్ గొవింద సురేశ్, నాయకులు జానీ, విజేందర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్, వీరయ్య, కిరణ్, ప్రభాకర్ పాల్గొన్నారు. ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు వినతి పత్రం అందజేశారు. నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, గ్రామ అధ్యక్షుడు మామిండ్ల సంపత్, మాజీ ఎంపీటీసీ కడ్దూరి రాజు, నాయకులు రాజు, కుమార్, రఘువంశీ, రాములు, ప్రతాప్, అజయ్, రఘుపతి, కొమురయ్య, రవి, ప్రవీణ్, దిలీప్, మహేశ్, సునీల్, వెంకటరమణ, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, కుమార్ పాల్గొన్నారు. గ్రేటర్ 57వ డివిజన్‌లోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్వీ నాయకులు వినతిపత్రం అందజేశారు. మనోజ్ కుమార్, రంజిత్, ప్రశాంత్, సుధాకర్, రాజేందర్, రాజ్‌గోపాల్, రఘు, వీరస్వామి, మధుకర్, రాజేశ్ పాల్గొన్నారు. హసన్‌పర్తిలోని గాంధీ విగ్రహానికి మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ పూలమాల వేసి వినతిపత్రం ఇచ్చారు. ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, శరత్, భగవాన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేశ్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని, నకిలీ గాంధీల కళ్లు తెరిపించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంగట్లో అర్రాసు పాడినట్లు ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్ల పాట పాడి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఎక్కడ తిరగబడతారో, నిలదీస్తారో అని పోలీసులకు అడ్డుపెట్టుకొని గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. మండల ఇన్‌చార్జి కర్ర సోమిరెడ్డి, నాయకులు లాల్ మహ్మద్, బొడ్డు ప్రభుదాస్, హరీశ్, లక్క శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, ప్రతాప్, మూర్తి, రమేశ్ విజయ్, బేర మధుకర్ పాల్గొన్నారు.

శాయంపేట : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేలేరు : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హసన్‌పర్తి : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఐనవోలు : ఒంటిమామిడిపల్లిలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యువ పరిశోధకులు ముందుకు రావాలి

కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జనవరి 30 : ఔషధ రంగంలో యువ పరిశోధకులు ముందుకు రావాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో 'రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ఫార్మస్యూటికల్ సైన్సెస్' అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలకు 50 సంవత్సరాల గొప్ప వారసత్వం ఉందని, దాన్ని యువ విద్యార్థులు కొనసాగించాలన్నారు. పోటీ ప్రపంచంలో తట్టుకొని రాణించాలంటే అకాడమిక్, రీసెర్చ్‌పై శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్య సమస్యలకు ప్రస్తుత జీవన విధానమే కారణమన్నారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, నాందేడ్ శ్రీరామానంద్ తీర్థ్ మరట్వాడ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆచార్యులు శశికాంత్ సీ ధవాలే, హైదరాబాద్ నోవార్టిస్ శాస్త్రవేత్త వేణుగోపాల్, హైదరాబాద్ నల్లమల్లారెడ్డి ఫార్మసీ కాలేజీ డీన్ కృష్ణమోహన్ చిన్నాల విస్తృత ఉపన్యాసం చేశారు. డాక్టర్ మహేశ్ ఫార్మసీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్న అవకాశాలపై వివరించారు.

రైల్వే డీఆర్ఎం బీకే జైన్‌ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యే

కాజీపేట, జనవరి 30 : కాజీపేట రైల్వేస్టేషన్ పరిసరాల్లో నూతనంగా నిర్మించనున్న బస్‌స్టేషన్‌కు వెంటనే స్థలం కేటాయించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం సికింద్రాబాద్‌లోని రైల్వే సంచాలన్ భవన్‌లో డీఆర్ఎం బీకే జైన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు రైల్వే డీఆర్ఎం సానుకూలంగా స్పందించి బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్‌పై కేసు పెట్టాలి

హనుమకొండ, జనవరి 30 : విధి నిర్వహణలో ఉన్న దళిత పోలీస్ ఆఫీసర్ ఏసీపీ జానీ నర్సింహులుపై అధికార మదం, అహంకార భావంతో దూషించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ అదాలత్ జంక్షన్ అమరవీరుల స్తూపం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ గ్రేటర్ వరంగల్ సిటీ ప్రెసిడెంట్ నాగారం మణితేజ, నాయకులు సాంబరాజు, బన్నీ, రోహిత్, సాయికుమార్, శివశంకర్, సిద్దార్థ్, సందీప్, భరత్, అనిల్, రాకేశ్, శ్రీశాంత్ పాల్గొన్నారు.

'కూరపాటి' రోడ్డు భద్రతా మాసోత్సవ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 30 : రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్ ఆధ్వర్యంలో హనుమకొండ బస్‌స్టేషన్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ కూరపాటి రమేశ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనం నడిపే సమయంలో మొబైల్ వాడకమే దీనికి కారణమన్నారు. డాక్టర్ కూరపాటి రాధిక మాట్లాడుతూ.. అందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ర్యాలీలో డాక్టర్ సుధాకర్, అశోక్ పరికిపండ్ల, రిటైర్డ్ డీఈవో చంద్రమోహన్, డాక్టర్ చందూనాయక్, చిలువేరు శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ తీస్తున్న డాక్టర్ కూరపాటి రమేశ్

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

దామెర, జనవరి 30 : మండలంలోని ఓగులాపురం సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌమార విద్యపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ.. కౌమార దశలో ఉన్న విద్యార్థులు చెడు అలవాట్లు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. సదస్సులో ప్రిన్సిపాల్ సమ్మయ్య, సర్వోదయ సంస్థ ప్రతినిధి ఇందిర పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలకు పెంచాలి

హసన్‌పర్తి, జనవరి 30 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు రేణుకుంట్ల సురేశ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలన్నారు. లేకపోతే కార్మికులు ఏకమై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్, యాసబాబు, నాగరాజు, భిక్షపతి, పాల్గొన్నారు.

దివ్యాంగుల చట్టాలపై అవగాహన కల్పించాలి

హనుమకొండ, జనవరి 30 : దివ్యాంగుల హక్కుల పరిరక్షణ -2016 చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఆర్వో వైవీ గణేశ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ, వైద్యారోగ్య, విద్య, రెవెన్యూ శాఖల అధికారులతో దివ్యాంగుల హక్కుల పరిక్షణకు చేపట్టిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భర్తీ చేస్తామన్నారు. జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు, 60 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు ఎన్నికల విధుల నుంచి మినహాయింపునకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ బదిలీల్లో నిబంధనల మేరకు సదరన్ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. ఆర్డీవో రమేశ్ రాథోడ్, డీడబ్ల్యూవో జయంతి, డీఎంహెచ్‌వో అప్పయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో వైవీ గణేశ్

బల్దియా డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బదిలీ

కాశీబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ప్రసన్నరాణి

వరంగల్, జనవరి 30 : గ్రేటర్ కార్పొరేషన్ కాశీబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బదిలీ అయ్యారు. వెంటనే బాధ్యతలు అప్పగించాలని సీడీఎంఏ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో బల్దియా ప్రధాన కార్యాలయ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణికి బాధ్యతలు అప్పగించారు. వెంటనే కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే కృష్ణారెడ్డికి ఇటీవల కొత్తగా ఏర్పాటైన స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.

నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జనవరి 30 : భవన నిర్మాణదారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం లే అవుట్ అనుమతుల జారీ కోసం అమ్మవారిపేట, మడికొండ ప్రాంతాల్లో, వడ్డేపల్లిలో భవన నిర్మాణాల అనుమతుల జారీకి స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించిన వారికి అనుమతులు మంజూరు చేయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు అర్షద్, రజిత పాల్గొన్నారు.

అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, JANIMIYA MOHAMMAD S/o MOHAMMAD SAHEB HUSSAIN, Age: 38, Occu : Coolie, R/o, H.No. 5-7-113, Lashkar Bazar, Near Gayatri Bank, Hanumakonda Mdl, Hanumakonda Dist. T.G. Changed my daughter name as GOUSIYAA MOHAMMAD instead of MOHAMMAD GOUSIYAA for all purposes.

CHANGE OF NAME

*I, FAZULATH BEGUM (Old Name) R/o. H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal City & Dist-506002. Telangana State, have Changed my name from FAZULATH BEGUM to FAZEELATH FATHIMA (New Name) W/o.MUZAFFAR HUSSAIN K.

NTW-6548

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వాలి

హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా

మాట్లాడుతున్న హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా

సుబేదారి, జనవరి 30 : మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని హోంగార్డ్స్ అడిషనల్ డీసీపీ స్వాతి లక్రా పోలీసు అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌ను తనిఖీ చేశారు. సీపీ అంబర్ కిశోర్ ఝా, ఇతర పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. కమిషనరేట్ పనిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సీపీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏడాదిలో జరిగిన నేరాలు, దర్యాప్తు, నిందితులకు పడిన శిక్షల వివరాలను అడిషనల్ డీజీపీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన షీటీం విభాగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. డ్రంగ్స్ నియంత్రణ, యాంటీ ర్యాంగింగ్, సేఫ్టీ ట్రాఫిక్ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం తర్వాత ఆర్మ్‌డ్ రిజర్వ్ ఆయుధాగారం, నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్, ఏఎస్సీలు చేతన్, మానన్‌భట్ పాల్గొన్నారు.

బల్దియాలో గాంధీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటిస్తున్న అదనపు కమిషనర్, అధికారులు

గాంధీ మార్గం ఆచరణీయం

బల్దియా అదనపు కమిషనర్ జోనా

వరంగల్, జనవరి 30 : స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ అనుసరించిన అహింసా మార్గం ఆచరణీయమని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. గురువారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో గాంధీ 77వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో రాజేశ్, జేఏవో సరిత, జగదీశ్వరి, సూపరింటెండెంట్లు బాకం సంతోష్‌కుమార్, దేవేందర్, రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

నగరంలో వైభవంగా శోభాయాత్ర

- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 30 : నగరంలో పబ్లిక్‌గార్డెన్ నుంచి సుబేదారి ఆర్ట్స్ కాలేజీ వరకు సంకీర్తన మండలి ఆధ్వర్యంలో త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి శోభాయాత్ర నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి ర్యాలీలో పాల్గొన్న ర్యాలీలో ప్రాచీక కళారూపాలైన బోనాలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరిలో మానసిక శక్తిని పెంపొందింపజేసేది సంకీర్తనేనని, ప్రతి కళారూపంలోనూ దైవత్వం దాగి ఉంటుందన్నారు. హిందూ ధార్మిక విలువలను విస్తరింపజేయాలన్న లక్ష్యంతో సంకీర్తన మండలి ఆవిర్భవించిందని, తొలి కార్యక్రమం ఓరుగల్లులో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిన్నజీయర్‌స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. నేపాల్ కృష్ణమాచార్య, సముద్రాల శఠగోపాచార్య, నాయిని నీలిమా, ఆచార్య జ్యోతి పాల్గొన్నారు.

పబ్లిక్‌గార్డెన్ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్తున్న చిన్నజీయర్‌స్వామి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బాల వికాస సేవలు అభినందనీయం

ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కేవీ రమణారెడ్డి

కాజీపేట, జనవరి 30 : బాల వికాస సంస్థ అతి తక్కువ ధరకు శుద్ధమైన నీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని కామారెడ్డి, జనగామ ఎమ్మెల్యేలు కేవీ రమణారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫాతిమానగర్‌లోని బాల వికాస ట్రెనింగ్ సెంటర్‌లో సమర్థ నిర్వహణ- సుస్థిర పథకాలు అనే అంశంపై మహాసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమిటీల సభ్యులు గ్రామ స్థాయిలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కారోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బాల వికాస చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్లాంట్ల నిర్వాహకులు ఎదుర్కొంటున్న కరెంటు ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడం ఒక వరమన్నారు. బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, సోఫార్ కెనడా డైరెక్టర్ శోభ, బాల వికాస అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, రైతు వికాస అధ్యక్షుడు రాజ మౌళి, జనవికాస అధ్యక్షుడు మర్రెడ్డి, డైరెక్టర్లు రాహుల్, సునీతారెడ్డి పాల్గొన్నారు.

కోడ్ ఎఫెక్ట్.. ఫ్లెక్సీల తొలగింపు

శాయంపేట, జనవరి 30 : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించారు.

జిల్లా గ్రంథాలయంలో బడ్జెట్ సమావేశం

హనుమకొండ చౌరస్తా, జనవరి 30 : హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ అధ్యక్షతన 2025-26 బడ్జెట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం గ్రంథాలయం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథ పాఠకులకు కల్పించే సౌకర్యాల గురించి చర్చించి ఆమోద